**ఆకాశవాణి హైదరాబాద్ విభాగం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 22.06.2025** **సమయం:18:10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. తెలంగాణకు నరేంద్ర మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలలో 11 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
2. రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు నిర్మించి, లబ్ధిదారులకు అందజేస్తామని రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
3. రాష్ట్రంలో గ్రామాల పరిస్థితి దయనీయంగా ఉందని, గ్రామపంచాయతీలకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు.
4. రాష్ట్రంలో నేటి నుంచి ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**.........................................................**

**కిషన్ రెడ్డి:**

తెలంగాణకు మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలలో 11 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఎన్ డి ఎ ప్రభుత్వం కీలక భూమిక పోషిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ లో ఎంపి ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప్ సభలో ఆయన ప్రసంగించారు. గత యూపీఎ ప్రభుత్వ హయాంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం ఉండేదని,కానీ ప్రస్తుతం నరేంద్ర మోదీ నేతృత్వంలో అద్భుతమైన

సమర్థవంతమైన పరిపాలన కొనసాగుతుందని కేంద్రమంత్రి  కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలు ఆశలకు అనుగుణంగా ఎన్డీఏ ప్రభుత్వం పరిపాలిస్తోందని ఆయన అన్నారు.

**Special Feature: 11 years Of Govt**

సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం ధ్యేయగా మన దేశం గత దశాబ్ద కాలంగా పరివర్తన చెందింది. ముఖ్యమైన రంగాల్లో గత 11 ఏళ్లుగా ప్రభుత్వం చేసిన కృషిపై ఆకాశవాణి వార్తావిభాగం ఒక ప్రత్యేకమైన కథనాన్ని ప్రసారం చేస్తోంది. స్వచ్ఛ ఇంధనం, భౌగోళిక నాయకత్వంపై ఈనాటి కథనం మీ కోసం.

..........V/C.....

NRT

దేశం అబివృద్ది దిశలో ముందుకు సాగుతున్న కొద్దీ, దేశ సమతుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే ఇంధన వ్యూహం ఆర్థిక వృద్ధికి స్థిరమైన భవిష్యత్తుకు ఊతమిస్తూనే ఉంది.

**వాతావరణం**

రాష్ట్రంలో నేటి నుంచి ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఉమ్మడి నల్గొండ జిల్లా, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబాద్ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

డెస్క్

**బిసి కమీషన్**

ప్రభుత్వ శాఖలు, పలు కార్పొరేషన్ల లో పనిచేస్తున్న బీసీ ఉద్యోగుల వివరాలు అందించాలని బీసీ కమిషన్ ప్రభుత్వ శాఖలను మరోసారి ఆదేశించింది. జనవరిలోనే ఇందుకు సంబంధించి లేఖ రాయగా,కొన్ని శాఖలు మాత్రమే వివరాలు ఇచ్చాయనీ,అవి కూడా తాము అడిగిన నమూనాలో లేవని కమిషన్ గుర్తించింది. దీంతో జూన్ 25 లోగా సమగ్రంగా వివరాలు

సమర్పించాలని  కమిషన్ ఆదేశించింది. మొత్తం బిసి ఉద్యోగుల సంఖ్య బిసిల మంజూరైన పోస్టుల వివరాలు వాటిలోని ఖాళీల వివరాలు, బిసిల రిజర్వేషన్ల అమలు వంటి వివరాలను తెలియజేయాలని ప్రభుత్వ శాఖలను బిసి కమీషన్ కోరింది.

డెస్క్

**జిల్లా సమీక్షా :**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో అనేక కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామని జిల్లా ఇంఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కలెక్టరేట్ లో ఈరోజు జరిగిన సమీక్షా సమావేశంలో వివిధ శాఖల పనితీరుని ప్రభుత్వ పథకాల అమలు పురోగతిని ఆయన సమీక్షించారు. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాలు తమ ప్రభుత్వ ప్రాధాన్య అంశాలుగా పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన అస్తవ్యస్త పాలనను ప్రస్తుతం తాము సరిదిద్దుతున్నామని, ఇందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారం కావాలని ఆయన కోరారు. ఈ జిల్లా సమీక్షా సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పిటిసి, కరీంనగర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

మట్టితో చేసిన ఇటుకలను వాడి పర్యావరణాన్ని కాపాడాలనే లక్ష్యంతో "సండే బ్రిక్స్ ఛాలెంజ్" అనే కార్యక్రమాన్ని కొత్తగూడెంలోని ప్రగతి మైదాన్ లో భద్రాది కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారు. ఇందులో పలువురు  ఔత్సాహికులు ఉత్సాహంగా పాల్గొని మట్టితో ఇటుకలు తయారు చేశారు. సండే బ్రిక్స్ ఛాలెంజ్ లో ముందుగా బెంగుళూరుకు చెందిన నిపుణుడితో మట్టి ఇటుకలను ఎలా చేయాలో శిక్షణ ఇప్పించారు.  ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఆకాశవాణికి ఆయన వివరించారు.

కలెక్టర్ సౌండ్ బైట్ ..........

పిటిసి

**డ్రగ్స్**

గంజాయి, మాదక ద్రవ్యాలను ఎట్టి పరిస్థితిలో వినియోగించరాదని వాటి నియంత్రణలో యువత కీలకంగా వ్యవహరించాలని, రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేశ్ బీ గీతే కోరారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**ఇందిరమ్మ ఇండ్లు :**

రాబోయే మూడున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు నిర్మించి, లబ్ధిదారులకు అందజేస్తామని రెవిన్యూ ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆగస్టు 15 నాటికి భూ భారతికి సంబంధించి వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిష్కరించి రైతులకు మేలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ప్రతి పేదవాడి సొంతింటికల నెరవేర్చడం కోసం ఉద్దేశించిన ఈ పథకం కింద లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని జిల్లా కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. పాలన సంస్కరణలలో భాగంగా ధరణి స్థానంలో భూభారతి తెచ్చి సమర్ధవంతంగా అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా, నకిరేకల్ లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రితో పాటు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంఎల్ఏ వేముల వీరేశం పాల్గొన్నారు.

పిటిసి నల్లగొండ జిల్లా

**హారీష్ రావు :**

రాష్ట్రంలో గ్రామాల స్థితి, పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయంగా మారిందని, తమ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీలకు ఇచ్చిన నిధులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ

కార్యదర్శుల పనితీరు వల్ల తెలంగాణ గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హారీష్ రావు అన్నారు. ఈ అంశాల పై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కు ఆయన లేఖ రాశారు.  కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిధులు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తమ సొంత నిధులు ఖర్చు చేస్తున్నారని, ఆ బిల్లులు రాక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. మాజీ సర్పంచులకు సైతం బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల నోటిఫికేషన్ వస్తే.. బిల్లులు రావడం మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున త్వరగా విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు ఆరు డిమాండ్లను హరీశ్‌రావు తన లేఖలో ప్రస్తావించారు.

డెస్క్

**ఈటల రాజేందర్ :**

ఎందరో పోరుల బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. సికింద్రాబాద్లో నిర్వహించిన వికసిత భారత సంకల్ప సభలో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని రంగాలలో దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నారని ప్రశంసించారు.

డెస్క్